ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 31.07.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఈరోజు సభలో గందరగోళానికి దిగడంతో లోక్‌సభ మధ్యాహ్నం వరకు వాయిదా పడింది.

2. వియత్నాం ప్రధానమంత్రి ఫామ్ మిన్ చిన్ మూడు రోజుల భారత పర్యటనకు కొత్త ఢిల్లీ చేరుకున్నారు.

3. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేషనల్ అప్రెంటిస్‌షిప్, ట్రైనింగ్ స్కీమ్ 2.0 పోర్టల్‌ను ప్రారంభించారు.

4. కేరళలో, నిన్న వయనాడ్‌ను భారీ కొండచరియలు అతలాకుతలం చేశాయి. ఈ సంఘటనలో మృతుల సంఖ్య 135కి చేరుకుంది.

5.

**LS-ADJOURN**

దేశంలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఈరోజు సభలో గందరగోళానికి దిగడంతో లోక్‌సభ మధ్యాహ్నం వాయిదా పడింది. ఈ ఉదయం సభ సమావేశం కాగానే కాంగ్రెస్ సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తారు. అనంతరం కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ తదితర పార్టీల సభ్యులు తమ డిమాండ్‌కు మద్దతుగా నినాదాలు చేస్తూ సభాపతి వేదిక వద్దకు దూసుకెళ్లారు. స్పీకర్ ఓం బిర్లా పదే పదే వారిని వారించినప్పటికి పరిస్థితి అదుపు కాలేదు. గందరగోళం మధ్య స్పీకర్ ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు ప్రయత్నించారు. సభలో విపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అసంతృప్తి వ్యక్తం చేశారు. సాయుధ బలగాలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తూ దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశంలో హింసను రెచ్చగొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రిజిజు ఆరోపించారు. గందరగోళం కొనసాగడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

NSD

**LS-VAISHNAW BULLET TRAIN**

బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... ప్రాజెక్టులో భాగంగా సముద్రం కింద 30 మీటర్ల లోతులో దేశంలోనే తొలిసారిగా 21 కిలోమీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. 320 కిలోమీటర్ల పొడవు నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని, ఆత్మనిర్భర్ భారత్ ప్రచారం కింద అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ నిర్మాణం సాంకేతికతతో కూడినదని అశ్విని వైష్ణవ్ వివరించారు.

NSD

**VIETNAM PM**

వియత్నాం ప్రధానమంత్రి ఫామ్ మిన్ చిన్ మూడు రోజుల భారత పర్యటనకు కొత్త ఢిల్లీ చేరుకున్నారు. పలువురు మంత్రులు, వాణిజ్యవేత్తలతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా ఆయనతో పాటు మన దేశం వచ్చింది. ప్రధానమంత్రి చిన్హ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. చిన్హ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ లను కూడా కలుసుకుంటారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ వియత్నాం ప్రధానమంత్రిని కలుసుకోనున్నారు. 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వియత్నాం పర్యటన సందర్భంగా భారతదేశం, వియత్నాంల మధ్య చారిత్రక, నాగరికత సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఎదిగాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

NSD

**DHARMENDRA PRADHAN**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేషనల్ అప్రెంటిస్‌షిప్, ట్రైనింగ్ స్కీమ్ 2.0 పోర్టల్‌ను ప్రారంభించారు. కొత్త ఢిల్లీలో ప్రత్యక్ష బదిలీ పద్ధతి  ద్వారా అప్రెంటిస్‌లకు 100 కోట్ల రూపాయల స్టైపెండ్‌లను పంపిణీ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ వంటి వివిధ రంగాలలో శిక్షణ పొందుతున్న అప్రెంటీస్లకు ఈ స్టైఫండ్ పంపిణి చేశారు. ప్రభుత్వ దృష్టి సారించిన యువత నైపుణ్యం, ఉపాధి అనుగుణంగా ఈ చర్య ఉంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన్ మాట్లాడుతూ... ఈ ఏడాది బడ్జెట్‌లో నైపుణ్యం, ఉపాధిని పెంపొందించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన్నట్లు చెప్పారు. అన్ని విద్యా సంస్థలు, పరిశ్రమలు NATS 2.0 పోర్టల్‌లో చేరాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం. జగదీష్ కుమార్ మాట్లాడుతూ... యువత దేశాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఈ పోర్టల్ చాలా అవసరమని తెలిపారు.

NSD

**KERALA WAYANAD:**

కేరళలో, నిన్న వయనాడ్‌ను భారీ కొండచరియలు అతలాకుతలం చేశాయి. ఈ ఘటనలో మృతుల సంఖ్య 135కి చేరుకుంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో 186 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. దాదాపు 200 మంది తప్పిపోయారు. మరింత మంది ఆచూకీ తెలియవలసి ఉంది. భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం, NDRF, తదితర ఏజెన్సీలు సంయుక్త సహాయ, రక్షణ పనులు ప్రారంభించాయి. వాయనాడ్‌లో 45 సహాయ శిబిరాలను ప్రారంభించి, 3,069 మందికి వసతి కల్పించారు. మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ నిన్న రాత్రి వాయనాడ్ చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఆర్మీ సీనియర్ అధికారులతో ఆయన మాట్లాడారు. కలపేటలోని సహాయ శిబిరాన్ని కూడా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కోజికోడ్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఈరోజు నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేస్తారని చెప్పారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈరోజు వాయనాడ్‌లో పర్యటించనున్నారు. ఇదిలా వుండగా, మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తిరువనంతపురం, కొల్లాం మినహా 12 జిల్లాల్లో విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు.

NSD

## ISMAIL HANIYEH DEATH

హమాస్ రాజకీయ అధినేత ఇస్మాయిల్ హనియే టెహ్రాన్‌లో హత్యకు గురయ్యాడు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు టెహ్రాన్ లోని తన నివాసానికి వచ్చినప్పుడు దుండగులు ఆయనను కాల్చి చంపారని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) ఈరోజు ఒక ప్రకటనలో తెలియజేసింది. ఆయనతో పాటు

ఒక అంగరక్షకుడు కూడా చనిపోయారు. ఈ హత్యకు సంబంధించిన మరిన్ని వివరాలు అందవలసి ఉంది. హనీయే హమాస్ రాజకీయ ముఖ చిత్రంగా, అనేక శాంతి చర్చలలో చురుకుగా పాల్గొన్నారు.

NSD

**PREZ- GOVERNORS CONFERENCE**

రాష్ట్రపతి భవన్ లో ఆగస్టు 2న గవర్నర్లతో జరిగే రెండు రోజుల సదస్సుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల గవర్నర్లు హజరవుతారని రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు కూడా ఈ సదస్సుకు హాజరుకానున్నారు. నీతి ఆయోగ్ సిఈవో తో పాటు ప్రధానమంత్రి కార్యాలయ సీనియర్ అధికారులు, హోం మంత్రి కార్యాలయ అధికారులు సదస్సుకు హాజరవుతారు. కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాల అమలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, ఇతర అభివృద్ధి అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు.

**NSD**

**TELANGANA- GOVERNOR (details for website)**

తెలంగాణ గవర్నర్‌గా నియమితులైన జిష్ణు దేవ్‌వర్మ ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సాయంత్రం 5.03 గంటలకు నిర్వహించేందుకు రాష్ట్ర యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. త్రిపుర రాష్ట్రానికి 2018 నుండి 2023 వరకు ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన జిష్ణు దేవ్ వర్మ, సీపీ రాధాకృష్ణన్ స్థానంలో కొద్ది రోజుల క్రితం తెలంగాణ కొత్త గవర్నర్‌గా నియమితులయ్యారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా పనిచేశారు. 1993లో బీజేపీలో చేరినప్పటి నుంచి పార్టీలో కీలక పాత్ర పోషించారు. త్రిపుర ప్రభుత్వంలో విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయత్ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ మంత్రిత్వ శాఖల బాధ్యతలను కూడా నిర్వహించారు. NSD

## UP ASSEMBLY

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ చట్టవిరుద్ధమైన మత మార్పిడి (సవరణ) బిల్లు 2024ను ఆమోదించింది. ప్రస్తుత సవరణలు నేర శిక్షను పెంచడం ద్వారా ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేయడం లక్ష్యంగా ఉన్నాయి. ఇంతకుముందు చట్టం ప్రకారం గరిష్టంగా 10 సంవత్సరాల శిక్ష, 50 వేల రూపాయల వరకు జరిమానా ఉండేది. ప్రస్తుత సవరణలు వివిధ మత మార్పిడి సంబంధిత నేరాలకు శిక్షల పరిమాణాన్ని పెంచాయి. ఈ బిల్లు ప్రకారం రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా మత మార్పిడికి పాల్పడితే 3 నుంచి 10 ఏళ్ల వరకు శిక్ష విధిస్తారు. అదే సమయంలో, విదేశీ నిధులతో సామూహిక మత మార్పిడులు, వ్యక్తిగత మత మార్పిడికి 7 నుండి 14 సంవత్సరాల వరకు శిక్ష విధిస్తారు.

NSD

## JAPAN EARTHQUAKE

ఈ ఉదయం టోక్యో మెట్రోపాలిటన్ ప్రాంతంలో రిక్టర్ స్కేల్ పై 4.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. టోక్యో, కనగావా, చిబా ప్రిఫెక్చర్ ప్రాంతాల్లో స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1:47 గంటలకు భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. టోక్యోలోని 23 వార్డులలో 120 కి.మీ లోతులో, భూకంప కేంద్రం ఉందని సమాచారం, సునామీ హెచ్చరికలు జారీ చేయనప్పటికీ సెంట్రల్ టోక్యోలో ప్రకంపనలు తీవ్రంగా సంభవించాయి. ఈ ప్రకంపనల కారణంగా ఎటువంటి ఆస్థి నష్టం లేదా ప్రాణనష్టం జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదు.

NSD

**T20 CRICKET:**

భారత్, శ్రీలంక జట్ల మధ్య గత రాత్రి జరిగిన మూడవ టీ20 మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. భారత్ చివరి మ్యాచ్లో శ్రీలంకను ఓడించి, సిరీస్‌ను 3-0 తో

క్రైవసం చేసుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. 138 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 137 పరుగులే చేసి సూపర్ ఓవర్‌కు చేరుకుంది. మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన వాషింగ్టన్ సుందర్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా ఎంపికయ్యారు.

**NSD**

**PARIS OLYMPICS-TODAY'S EVENTS**

పారిస్ ఒలింపిక్స్ లో మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా పివి సింధు, ఎస్టోనియాకు చెందిన క్రిస్టిన్ తో, పురుషుల సింగిల్స్ లో లక్ష్య సేన్ ఇండోనేషియాకు చెందిన జోనాతన్ క్రిస్టీతో, హెచ్ ఎస్ ప్రణోయ్ వియత్నాం కు చెందిన లీ తో తలపడతారు. టేబుల్ టెన్నిస్ లో ఆకుల శ్రీజ, సింగపూర్ కు చెందిన జియాన్ జింగ్ తో తలపడతారు. విలువిద్యలో తరుణ్ దీప్ రాయ్, దీపికా కుమారీ పోటిలో ఉన్నారు. షూటింగ్ లో భారత్ కు చెందిన ఐశ్వరి ప్రతాప్ సింగ్ తోమర్ 50 మీటర్ల రైఫిల్ పోటీల్లో పాల్గొంటారు.

**NSD**

**MD**

రాబోయే కొద్ది రోజులలో దేశంలోని వాయువ్య, ఈశాన్య, పశ్చిమ, మధ్య, దక్షిణ ప్రాంతాలలో అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈరోజు కర్ణాటక, మధ్య మహారాష్ట్రలో శనివారం వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది. రానున్న నాలుగు రోజుల పాటు దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఢిల్లీలో రేపటి నుండి వచ్చే ఐదు రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. పంజాబ్‌లో ప్రస్తుత కాలంలో తగినంత వర్షపాతం కాలేదని,  అయితే ఈరోజు, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని

వాతావరణ శాఖ అంచనా వేసి ఆరెంజ్, ఎల్లో అలర్ట్ లు జారీ చేసినట్లు మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. NSD

**LS-ADJOURN**

The Lok Sabha has been adjourned till 12 noon following uproar by the opposition parties demanding caste census in the country. When the House met this morning, Congress members tried to raise the issue. Later, members from Congress, DMK, Samajwadi Party, and others trooped into the well raising slogan in support of their demand. Speaker Om Birla repeatedly asked them to go back to their seats, but they continued with their sloganeering. Amid din, the Speaker tried to run the Question Hour. He said, disturbing the proceedings of the House in a pre-planned manner is not appropriate. Parliamentary Affairs Minister Kiren Rijiju criticized the opposition for their conduct in the House. He accused Congress of trying to weaken the country by making comments against the armed forces. Mr. Rijiju also alleged that Congress is trying to incite violence in the country. As the ruckus continued, the House was adjourned till 12 Noon.

**LS-VAISHNAW BULLET TRAIN**

Government today asserted that the Bullet Train project is moving on fast track. Replying to supplementaries in the Lok Sabha during Question Hour today, Minister for Railways Ashwini Vaishnaw said, for the first time in the country a 21 kilometres long tunnel is being constructed 30 metres under the sea as part of the project. He said, 320 kilometres of the foundation work of the project has been completed and many initiatives are taking place under Atmanirbhar Bharat campaign. Mr Vaishnaw said, Bullet Train project is a technology-intensive project.

**KERALA WAYANAD:**

In Kerala, the death toll in the massive landslide that devastated Wayanad yesterday has risen to 135. The toll is likely to rise further. 186 persons are undergoing treatment at various hospitals in the region. Nearly 200 people are missing; however, the exact number of those missing is yet to be ascertain. A joint rescue and relief operation by the Army, Navy, Air Force, NDRF and other agencies has begun. 45 relief camps have been opened in Wayanad, where 3,069 persons have been accommodated. Minister of State for Minority Affairs George Kurian reached Wayanad last night and took stock of the relief operations. He interacted with the senior officials of

NDRF and the Army. He also visited a relief camp at Kalpetta. Speaking to media persons in Kozhikode, the Minister said search and rescue operations will be intensified from today. He said three more NDRF teams and a Dog Squad of the Indian Army will also join the operations. Kerala Governor Arif Mohammed Khan and Chief Minister Pinarayi Vijayan will be visiting Wayanad today. Meanwhile, the IMD has declared Orange alert in the districts of Malappuram, Kozhikode, Wayanad, Kannur and Kasaragod, indicating the possibility of isolated heavy to very heavy rainfall. The authorities have declared holiday for educational institutions in 12 districts except Thiruvananthapuram and Kollam.

**VIETNAM PM**

Prime Minister of Vietnam, Pham Minh Chinh has arrived in New Delhi for a three-day state visit to India. He is accompanied by a high-level delegation, including several ministers, deputy ministers, and business leaders. Prime Minister Chinh is scheduled to hold bilateral discussions with Prime Minister Narendra Modi, who will host a luncheon in his honor. Prime Minister Chinh will also meet President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar. External Affairs Minister Dr. S. Jaishankar will also call on the visiting Prime Minister. According to the Ministry of External Affairs, India and Vietnam's long-standing historical and civilizational ties were elevated to a Comprehensive Strategic Partnership during Prime Minister Narendra Modi's visit to Vietnam in 2016.

**DHARMENDRA PRADHAN**

Union Minister for Education Dharmendra Pradhan launched the National Apprenticeship and Training Scheme 2.0 Portal and disbursed 100 crore rupees stipends to apprentices through the DBT mode in New Delhi. These apprentices are undergoing training in various sectors like Information Technology, manufacturing, automobile among others. This initiative aligns with the Government's focus on skilling and employability of youth. Addressing the event, Mr. Pradhan said, this year’s budget also lays great emphasis on boosting skilling and employment. The Minister appealed to all educational institutions and industries to join NATS 2.0 portal. On the occasion, UGC chairman Prof. M. Jagadesh Kumar said, this portal is the need of the hour which will help youth to support the country's growth.

**IMD**

India Meteorological Department (IMD) has forecast isolated extremely heavy rainfall with very heavy falls over Northwest, Northeast, and West, Central and Southern parts of the country for the next few days. The IMD said, isolated extremely heavy rainfall is very likely over Karnataka today and over Central Maharashtra till Saturday. Many areas across the country will witness very heavy rainfall for the next four days. In Delhi, the weather department forecast a generally cloudy sky with heavy rain today, followed by light to moderate rain from tomorrow for the next five days. In Punjab, there has not been enough rainfall in various parts during the current monsoon season. However our correspondent reports that Meteorological Department has forecast heavy to very heavy rainfall for today and tomorrow and also issued orange and yellow alerts.

**TELANGANA- GOVERNOR (details for website)**

Telangana Governor-Designate, Jishnu Dev Varma will take oath as the Governor of State at Raj Bhavan in Hyderabad this evening. The state administration has made all arrangements for the ceremony to be held at 5.03 PM. Jishnu Dev Varma, who served as Deputy Chief Minister of Tripura State from 2018 to 2023, was appointed the new Governor of Telangana a few days ago replacing the current Governor CP Radhakrishnan, who has been appointed as the Governor of Maharashtra State. Born on August 15 in 1957, Jishnu Dev Varma had served as the President of Badminton Association of India. He joined the BJP in 1993 and played a key role in the party since then. In the Tripura government, he also held the responsibilities of Power, Rural Development, Panchayat Raj, Finance, Planning, Science and Technology and Environment Ministries. He lost the Assembly election last year from Charilam in Sepahijala district.

**JAPAN EARTHQUAKE**

An earthquake with a preliminary magnitude of 4.7 jolted the Tokyo metropolitan area this morning. Japan Meteorological Agency has said that the temblor occurred at 01:47 a.m. local time, in areas in Tokyo, Kanagawa and Chiba Prefecture. At a depth of 120 km, the epicenter was located in Tokyo's 23 wards at latitude of 35.7 degrees north and a longitude of 139.6 degrees east. Central Tokyo felt the tremors strongly though no tsunami warnings were issued. There have been no reports of damage or casualties due to the tremors.

**UP ASSEMBLY**

The Uttar Pradesh Assembly has passed the Prohibition of Unlawful

Conversion of Religion (Amendment) Bill 2024. The current amendments aim to make this Act more stringent by increasing the punishment. Earlier under the law maximum punishment were 10 years and a fine of upto 50 thousand rupees. Current amendments have increased the quantum of punishment for various religious conversion related offences. Under this bill, provision of punishment of 3 to 10 years has been made for illegal religious conversion in the state. At the same time, punishment of 7 to 14 years has been fixed for mass religious conversions and religious conversion with foreign funds. The bill also states that if for religious conversion, life or wealth of a person is put under threat, or there is use of force or there is marriage or promise of marriage for the purposes of religious conversion, punishment will range from 20 years imprisonment to life imprisonment. The bill states that if a minor, woman or a person is lured and human trafficking is done, imprisonment ranging from 20 years upto life will be given. The UP government had made the first law against unlawful religious conversion in 2021.

**ISMAIL HANIYEH DEATH**

The political head of Hamas, Ismail Haniyeh, has been assassinated in Tehran. Iran's Islamic Revolutionary Guard Corps (IRGC) said in a statement today, Haniyeh was killed alongside one of his bodyguards at his residence in the Iranian capital while he was in the town to attend Iran's President Masoud Pezeshkian's swearing-in ceremony yesterday. There are no further details on the killing from the IRGC. Haniyeh was the face of Hamas and was active in several peace negotiations.

**T20 CRICKET:**

In cricket, India defeated Sri Lanka in the final T20 International, making a clean sweep of the three match series. Put into bat, India managed to post 137 runs for 9 wickets. Chasing the target of 138 runs, Sri Lanka was restricted at 137 for 8 wickets taking the game into the super over. Washington Sundar was named Player of the Match, while Suryakumar Yadav was announced the Player of the Series.